జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
శుక్రవారం 05 12 2025
సంపుటి 1 సంచిక 15
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195



విలేకరులు కావలెను
నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు
7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)




### ట్రాఫిక్ చలాన్లపై రాయితీ ప్రకటించలేదు

ట్రాఫిక్ చలాన్లపై 50 నుంచి 100 శాతం రాయితీ అంటూ కొన్ని రోజులుగా

2




### పెళ్లికాని ప్రసాద్‌లకు బ్యాడ్ న్యూస్..

61 రోజులు శుభకార్యాలకు బ్రేక్.. డిసెంబర్ 8 నుంచి 2026 ఫిబ్రవరి 6 వ తేదీ వరకు ఈ శుక్ర మౌఢ్యమి

2



### మాయమాటలతో మహిళ మోసం

పెట్టుబడి ఇస్తే అధిక మొత్తం ఇస్తానని డబ్బులు వసూలు . హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో బాధితుడి ఫిర్యాదు

2

## పారిశ్రామిక భూములను

# ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర



- హిల్ట్ చట్టంతో వేలాదిమంది కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం
- బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే జీవో 27ను అడ్డుకోవాలి
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**దశ, రాజేంద్రనగర్:**

పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.హిల్ట్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్లోని పారిశ్రామిక వాడలో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, నాయకులు కార్తీక్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించి కార్మికులను నేరుగా అడిగి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పారిశ్రామిక వాడకు కేటాయించిన భూములను తక్కువ ధరకే

..మిగతా 2వ పేజీలో

# రైజింగ్ సమ్మిట్ పై ఆశలు

- ప్రపంచ పెట్టుబడుల ఆకర్షణ - ఉద్యోగ కల్పన
- తెలంగాణకు గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్ - నమ్మకమైన గమ్యస్థానంగా తెలంగాణ రాష్ట్రం.
- సమ్మిళిత, సమతుల్య వృద్ధి - అన్ని ప్రాంతాల అభివృద్ధి ప్రణాళిక




**దశ, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో కీలక ఆర్థిక కేంద్రంగా నిలబెట్టాలనే సుదూర లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కు అంకురార్పణ చేస్తోంది. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని 'ఫ్యూచర్ సిటీ'లో నిర్వహించడానికి ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఈ సమ్మిట్‌ను కేవలం పెట్టుబడుల సమావేశంగా కాకుండా, రాబోయే రెండు దశాబ్దాల తెలంగాణ ప్రగతి ఆవిష్కరణ వేదికగా చెప్పవచ్చు.

**విజన్ డాక్యుమెంట్.**

తెలంగాణ రైజింగ్2047తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ముఖ్య కేంద్ర బిందువు తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్. 2047 నాటికి మన దేశం స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాలను జరుపుకోనుంది. ఈ ఉత్సవాల నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని $3$ ట్రిలియన్ డాలర్ల ($250$ లక్షల కోట్ల) ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న రోడ్ మ్యాప్ తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్లో ఉంది. దీని ద్వారా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దీర్ఘకాలిక పునాదిని పటిష్టంగా వేయాలన్న యోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**ప్రపంచ పెట్టుబడుల ఆకర్షణ ఉద్యోగ కల్పన.**

తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలను, పారిశ్రామికవేత్తలను

..మిగతా 2వ పేజీలో



జిల్లా ల్యాండ్ రికార్డ్స్

## ఏడీ ఇంటిపై ఏసీబీ దాడి

**దశ, రంగారెడ్డి:**రంగారెడ్డి జిల్లా ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్ ఆస్తులపై ఏసీబీ సోదాలు జరిపింది. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో శ్రీనివాస్ ఇండ్లలో సోదాలు

2లో..

## తెలంగాణలో అదిలాబాద్‌ను అగ్రస్థానంలో నిలబెడతాం

### సీఎం రేవంత్ రెడ్డి



**దశ, అదిలాబాద్:**

తెలంగాణలోని వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పలు కీలక హామీలను ఇచ్చారు. అభివృద్ధి చెందిన జిల్లాగా తెలంగాణలో అగ్రస్థానంలో నిలబెట్టే విధంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి గారు ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా

..మిగతా 2వ పేజీలో

### సిబ్బంది కొరతతో సతమతం అవుతున్న ఇండిగో..




**గడిచిన రెండు రోజుల వ్యవధిలోనే వందలాది విమానాల రద్దు**

దశ, న్యూ ఢిల్లీ :
దేశంలోనే అతి పెద్ద విమానయాన సంస్థ ఇండిగో సేవల్లో తీవ్ర అంతరాయం కొనసాగుతున్నది. సిబ్బంది కొరతతో సతమతం అవుతున్న ఇండిగో.. నవంబర్‌లో ఏకంగా 1,232 సర్వీసులను రద్దు చేసినట్లు డీజీసీఏ బుధవారం ప్రకటించింది. అంతేకాదు, కేవలం గడిచిన రెండు రోజుల వ్యవధిలోనే వందలాది విమానాలను సంస్థ రద్దు చేసింది. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ సహా ఇతర పట్టణాలకు విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో సంక్షోభం తలెత్తింది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలు,

..మిగతా 2వ పేజీలో



## యాసిడ్ దాడి కేసులపై

# సుప్రీంకోర్టు షాక్

**దేశ్యాప్తంగా యాసిడ్ దాడి కేసుల పెండింగ్ వివరాలను వెల్లడించాలని అన్ని హైకోర్టులకు ఆదేశం**

**దశ, న్యూఢిల్లీ:** యాసిడ్ దాడి కేసులపై సుప్రీంకోర్టు షాక్ వ్యక్తం చేసింది. దేశ్యాప్తంగా యాసిడ్ దాడి కేసుల పెండింగ్ వివరాలను వెల్లడించాలని అన్ని హైకోర్టులకు సుప్రీంకోర్టు ఇవాళ ఆదేశం జారీ చేసింది. నాలుగు వారాల్లోగా ఆ సమాచారాన్ని ఇవ్వాలని చెప్పింది. ఢిల్లీలో రోహిణి కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఓ యాసిడ్ దాడి కేసును సుప్రీం విచారిస్తూ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. 16 ఏళ్లుగా యాసిడ్ దాడి కేసులో విచారణ జరగడం సిగ్గుచేటు అని ధర్మాసనం చెప్పింది. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయమాలా బాగ్చితో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రీం ధర్మాసనం తన షాక్‌ను వ్యక్తం చేసింది.షాహీన్ మాలిక్ కేసులో సుప్రీం స్పందిస్తూ.. 2009 నుంచి ఆ కేసు రోహిణి కోర్టులో ఉందని, ఇది న్యాయ వ్యవస్థను పరిహాసం చేయడమే అవుతుందని ధర్మాసనం చెప్పింది. ఇది చాలా సిగ్గుచేటు అంశమని, దేశ రాజధానిలో

..మిగతా 2వ పేజీలో

## రోజురోజుకు క్షీణిస్తున్న

# రూపాయి మారకం విలువ

- రోజురోజుకు క్షీణిస్తున్న రూపాయి మారకం విలువ
- గురువారం మరో 28 పైసలు కోల్పోయి
- ఆల్‌టైం హైకి 90.43కి పడిపోయిన రూపాయి
- రూపాయి పతనానికి ఆర్బీఐ బ్రేక్ వేసేనా?



**దశ, హైదరాబాద్:** రూపాయి మారకం విలువ రోజురోజుకు క్షీణిస్తున్నది. అంతర్జాతీయ మార్కెట్లో యూఎస్ డాలర్‌కు డిమాండ్ నెలకొనడంతో రూపాయి లైఫ్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. ఇప్పటికే 90.15 స్థాయికి పడిపోయిన విలువ గురువారం మరో 28 పైసలు కోల్పోయి ఆల్‌టైం హైకి 90.43కి పడిపోయింది. రూపాయి విలువ పతనం మరికొన్ని రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. డాలర్‌తో పోల్చితే

..మిగతా 3వ పేజీలో

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..



## మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు నివాళి

మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతిని పురస్కరించుకుని మహానగరపాలక సంస్థ పెద్ద అంబర్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో గురువారం వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎస్ . రవీందర్‌రెడ్డి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కిరణ్, హరికుమార్, తదితరులున్నారు. (**దశ, అబ్దుల్లాపూర్‌మెట్**)





## పెళ్లికాని ప్రసాద్‌లకు బ్యాడ్ న్యూస్..

**61 రోజులు శుభకార్యాలకు బ్రేక్..**
**డిసెంబర్ 8 నుంచి 2026 ఫిబ్రవరి 6 వ తేదీ వరకు ఈ శుక్ర మౌఢ్యమి.**

**దశ, హైదరాబాద్:** పెళ్లికాని ప్రసాద్‌లకు బ్యాడ్ న్యూస్.. చాలా మంది పెళ్లెప్పుడు అంటే ఏడాది ఆఖరి మాసంలో చేసుకుంటున్నా అంటూ కొంతమంది.. వచ్చే ఏడాది మొదటి నెలలోనే పెళ్లి బాజా పెట్టేస్తా అని మరికొంత మంది చెప్పు కొస్తుంటారు.. అలా చెప్పేవారికి, ఏడాది ఆఖరి మాసంలో, ఏడాది మొదటి మాసంలో వివాహాలు చేసుకునేవారికి ఇది బ్యాడ్ న్యూస్ ...హైందవ సంప్రదాయాల్లో ముహూర్తానికి ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు.. ముహూర్తం నిర్ణయించనిదే ఎటువంటి శుభకార్యక్రమాలకు పూనుకోరు.. తాము తలపెట్టిన పని అంతా సజావుగా, సంతృప్తిగా జరగాలంటే ముహూర్తం చాలా ముఖ్యం అంటుంటారు.. అందుకే ప్రతీ శుభకార్యక్రమాలకు ముహూర్తానికి అంతటి ప్రాధాన్యతనిస్తారు..సాధారణంగా శుభకార్యాలు నిర్వహించాలంటే గురు బలం బాగా ఉండాలి. అలాగే సిరిసంపదలు, సంతోషాలకు శుక్ర బలం ఎక్కువగా ఉండాలి. అయితే మూఢమి సమయంలో ఈ రెండు గ్రహాలు బలహీనంగా తేజస్సు కోల్పోయి ఉంటాయి.. కాబట్టి ఎలాంటి శుభకార్యాలు నిర్వహించకూడదు అంటుంటారు.. అందుకే ఈ మూఢమి ఉన్నన్నాళ్లూ ఎటువంటి శుభకార్యాలకు పూనుకోరు... అందుకే మీ అబ్బాయి పెళ్లెప్పుడు అని గనుక అంటే శూన్య మాసం కదండీ.. మూఢం వెళ్లాక ముహూర్తాలు పెట్టేస్తాం అంటుంటారు..మూఢమి అంటే శూన్యం లేదా చీకటి అని అర్థం. గురుడు లేదా శుక్రడు సూర్యుడితో కలిసి ఉండే కాలాన్ని మౌఢ్యమి అంటారు. దీనినే వాడుక భాషలో ఆయా ప్రాంతాలను బట్టి మూఢమి లేదా మూఢం అని అంటుంటారు. నవగ్రహాల్లోని గురుడు, శుక్రుడు గమనం చేస్తున్న క్రమంలో సూర్యుడికి దగ్గరగా వచ్చినప్పుడు అవి తమ కాంతిని కోల్పోవడం ద్వారా చీకటి లేదా మూఢమి సంభవిస్తుంది. దీనినే శూన్యం అనికూడా అంటుంటారు.. ఇంకా వివరంగా చెప్పాలంటే సౌర కుటుంబానికి సూర్యుడు పెద్దగా చెబుతారు. సూర్యుడి శక్తి, కాంతి అనంతం. అలాగే గురుడు, శుక్రుడు ఇవి రెండూ శుభ గ్రహాలు. ఈ శుభ గ్రహాలు మూఢమి సమయంలో తమ తేజస్సును కోల్పోవడం వల్ల.. చీకటి రోజులుగా భావించి శుభకార్యాలను వాయిదా వేస్తుంటారు. అందుకే ఈ మూఢమి ఉన్నన్ని రోజుల్లో ఎలాంటి శుభకార్యాలు చేయరు.ఈ ఏడాది డిసెంబర్ 8వ తేదీ నుంచి శుక్ర మౌఢ్యమి (గురుడు, శుక్రుడు అస్తంగత్వం) ఏర్పడనుందని పండితులు చెబుతున్నారు. అంటే డిసెంబర్ ఎనిమిది నుంచి 2026 ఫిబ్రవరి 6 వ తేదీ వరకు ఈ శుక్ర మౌఢ్యమి కొనసాగుతుంది. అంటే సుమారు 61 రోజుల పాటు ఈ మూఢం ఉండనుంది. శ్రీవిశ్వావసు నామ సంవత్సరం మార్గశిర బహుళ చవితి నుంచి మాఘమాసం బహుళ పంచమి వరకు ఈ శుక్ర మౌఢ్యమి కొనసాగుతుంది.. ఈ శుక్ర మౌఢ్యమి లో వివిధ పంచాంగాల్లో గణితాలలో తేడా వల్ల సూర్య గమనానికి దగ్గరగా గురుడు గాని శుక్రుడు గాని రావడం మూలంగా శుక్ర మౌఢ్యమి గాని గురు మౌఢ్యమి గాని ఏర్పడుతుంది. కొంతమంది 12 డిగ్రీలు గాను కొంతమంది 10 డిగ్రీలు గాను కొంతమంది 8 డిగ్రీలు గాను గ్రహించడం వల్ల ఈ తేదీలలో తేడాలు వస్తున్నాయి. అలాగే కొన్ని అనివార్యమైన, నిత్య కర్మలకు ఈ మూఢమి దోషం వర్తించదు. వాటిలో ప్రధానంగా రోజువారీ ప్రయాణాలు, నిత్యపూజ, అభిషేకం, నవగ్రహ శాంతి, సీమంతం, నామకరణం, అన్నప్రాశన వంటి కార్యక్రమాలు, చాతుర్మాస్య వ్రతాలు వంటివి ఈ శుక్ర మౌఢ్యమి రోజుల్లో వచ్చినా కూడా నిరభ్యంతరంగా చేసుకోవచ్చంటున్నారు.

## మాయమాటలతో మహిళ మోసం

**పెట్టుబడి ఇస్తే అధిక మొత్తం ఇస్తానని డబ్బులు వసూలు .**
**హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో బాధితుడి ఫిర్యాదు .**



**దశ, ఎల్బీనగర్ :** మగవారిని ట్రాప్ చేయడం.. బిజినెస్ పేరుతో ముంచేయడం.. సన్నిహితంగా ఉన్నప్పుడు వీడియోలు తీయడం..! ఆ తర్వాత బెదిరించడమే వృత్తిగా మార్చుకున్న ఒక కిలాడీ లేడీని గురువారం హయత్ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ నాగరాజు గౌడ్ తెలిపారు. మహిళపై ఇప్పటికే రాచకొండ కమిషనరేట్ పరిధిలోనే మొత్తం ఎనిమిది కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు తెలిపిన వివరాలు... గన్నపురెడ్డి కవిత అలియాస్ కవితా రెడ్డి తండ్రి అమృతారెడ్డి (40) వృత్తి బోటిక్ వ్యాపారం చేస్తున్నది. నాగోల్ డివిజన్ లలితా నగర్ ఉంటూ తాను బంగారు వ్యాపారం చేస్తున్నానని, తన బంగారు వ్యాపారానికి పెట్టుబడికి డబ్బులు ఇస్తే మరల ఎక్కువ మొత్తంలో తిరిగి ఇస్తానని తెలిపినవారిని నమ్మించి మోసం చేసింది. ఇబ్రహీంపట్నం మండలం బొంగులూర్ గేట్ లో నివాసం ఉంటున్న వినోద్ తాను మోసపోయానని గురువారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. వినోద్ కు తన స్నేహితుడు బత్తుల మధు ద్వారా కవితా రెడ్డి పరిచయం అయింది. గతేడాది అక్టోబర్ 11న స్నేహితుడు మధు, కవిత కలిసి ఫోన్ చేసి వినోద్ ను హయత్ నగర్ కు పిలిపించారు. తాను గోల్డ్ బిజినెస్ చేస్తానని, అర్జెంట్ గా రూ. 3 లక్షలు కావాలని నమ్మించి తీసుకుంది. మరో రెండు రోజుల్లో తన కూతురును పంపించి మరో రూ. 2.70 లక్షలు కావాలని కోరగా.. వినోద్ చెక్కు రూపంలో ఇచ్చాడు. ఈ పైసలు ఇవ్వకపోగా.. ఆమె స్నేహితురాలు సుధ అనే మహిళను కూడా పరిచయం చేసి, 'నేను ఇవ్వకపోయినా.. తను ఇస్తుంది' అని చెప్పింది. సుధ గ్రానైట్, క్రషర్స్ వ్యాపారం చేస్తుందని, సూర్యాపేటలో ఆమెకు వ్యవసాయ భూమి ఉందని చూపించింది. వివిధ కారణాలు చెప్పి ఆమెకు కూడా రూ. 8 లక్షలను వినోద్ ద్వారా ఇప్పించింది. ఏడాది గడిచినా.. ఇద్దరూ తీసుకున్న పైసలు ఇవ్వకపోగా.. డబ్బులు ఇవ్వాలని గట్టిగా నిలదీస్తే తాను మునగాల సీఐ రామకృష్ణారెడ్డి భార్యను అని, ఏం చేసుకుంటావో చేసుకో అంటూ బెదిరించిందని వినోద్ హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు హయత్ నగర్ పోలీసులు కవితారెడ్డిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఆమెపై నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరిని మోసం చేసింది. వనస్థలిపురం, ఎల్బీనగర్, సరూర్ నగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనట్లు గుర్తించారు.

### తెలంగాణలో అదిలాబాద్‌ను
## అగ్రస్థానంలో నిలబెడతాం

**మొదటి పేజీ తరువాయి**

బహిరంగ సభలో మాట్లాడుతూ, ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు, చనాక - కొరాట ప్రాజెక్టు, విమానాశ్రయం, విశ్వవిద్యాలయం ఏర్పాటు, సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం వంటి కీలకమైన ప్రాజెక్టులపై స్పష్టమైన ప్రకటన చేశారు.
తుమ్మిడిహట్టి వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టి ఈ జిల్లా పంట పొలాలకు నీళ్లిస్తామన్నారు. త్వరలోనే ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి ఆదిలాబాద్ జిల్లాకు విశ్వవిద్యాలయం మంజూరు చేస్తామని ప్రకటించారు. జిల్లాకు విశ్వవిద్యాలయం మంజూరు చేస్తామని, దాన్ని ఎక్కడ పెట్టాలన్నది స్థలం ఎంపికను ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు చర్చించి నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. ఆ వర్సిటీని ఇంద్రవెల్లిలో పెట్టడమే కాకుండా దానికి కొమురం భీం విశ్వవిద్యాలయంగా నామకరణం చేస్తే మరింత బాగుంటుందని సూచించారు.ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం తిరిగే లోపు 61 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేశాం. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ సంబరాలు ముగిన తర్వాత సమీక్ష నిర్వహించి మరో 40 వేల ఉద్యోగాల నియామకాల ప్రక్రియ చేపడుతాం. మొత్తంగా లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించారు

## ట్రాఫిక్ చలాన్లపై రాయితీ ప్రకటించలేదు



**దశ, హైదరాబాద్:**ట్రాఫిక్ చలాన్లపై 50 నుంచి 100 శాతం రాయితీ అంటూ కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసులు చెక్ పెట్టారు. ఎక్స్ వేదికగా ఈ ప్రచారంపై వివరణ ఇచ్చారు. ఈ నెల 13న లోక్ అదాలత్ లు జరుగుతున్న విషయం నిజమేనని, అయితే చలాన్లపై రాయితీ వార్తలు మాత్రం అబద్ధమని తెలిపారు. వాహనదారులు అనధికారిక ప్రకటనను నమ్మకూడదని... కేవలం పోలీస్ శాఖ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ మాత్రమే చెక్ చేస్తూ ఉండాలని సూచించారు. ఫేక్ వార్తలు నమ్మొద్దని వాహనదారులకు సూచించారు.వాహనదారులకు శుభవార్త, మీ వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను లోక్ అదాలత్ లో రాయితీతో చెల్లించవచ్చునని ఆ వార్తల సారాంశం. ఈ నెల 13న ట్రాఫిక్ పోలీసులు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని, లోక్ అదాలత్ కు హాజరై వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను 50 శాతం నుంచి 100 శాతం వరకు రాయితీతో చెల్లించవచ్చని ఆ ప్రచారంలో పేర్కొన్నారు.వివిధ రాష్ట్రాల్లో అదే రోజున లోక్ అదాలత్ లు నిర్వహిస్తుండటంతో ఈ ప్రచారం నిజమేనని వాహనదారులు భావించారు. అయితే, ఈ ప్రచారం ఉన్నతాధికారుల వరకూ చేరడంతో తాజాగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. ట్రాఫిక్ చలాన్లపై రాయితీకి సంబంధించి తమ శాఖ నుంచి ఎలాంటి ప్రకటన చేయలేదని స్పష్టం చేశారు.

## సిబ్బంది కొరతతో సతమతం అవుతున్న ఇండిగో..

**మొదటి పేజీ తరువాయి**

ఎయిర్‌పోర్టులలో రద్దీ వంటి కారణాలు విమానాల రద్దుకు దారితీస్తున్నాయి. గత రెండు రోజుల్లోనే ఏకంగా 250 నుంచి 300 విమానాలను సంస్థ రద్దు చేసింది. ఈ కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో సంక్షోభం ఏర్పడింది. ఫ్లైట్స్ రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేలాది మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుపోయి దిక్కుతోచని స్థితిలో ఆందోళన చెందుతున్నారు. ఎయిర్‌పోర్ట్స్ వద్ద భారీ క్యూలు దర్శనమిస్తున్నాయి. విమానాలు రద్దు కావడంతో ప్రముఖ ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరింది.విమాన సర్వీసులు రద్దు కావడంతో విమానాశ్రయాలలో ప్రయాణికులు ఆగ్రహంతో సిబ్బందిని నిలదీస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి. ప్రధాని నరేంద్ర మోదీ, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును ట్యాగ్ చేస్తూ పలువురు నెటిజన్లు ఎక్స్ వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 7 గంటలకు పైగా చిక్కుకుపోయిన ఓ ప్రయాణికుడు ఢిల్లీ ఎయిర్‌పోర్టులో తీవ్ర గందరగోళం తలెత్తినట్లు ఎక్స్‌లో పేర్కొన్నాడు. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు 12 గంటలకు పైగా ఎటువంటి కన్ఫర్మేషన్ లేకుండా పడిగాపులు పడుతున్నారని, ఇండిగో సిబ్బంది అబద్ధాలు చెబుతూ జలగల్లా పీడిస్తున్నారని విమర్శించారు.

**ఇండిగో విమానాల రద్దుపై దర్యాప్తు: డీజీసీఏ.**
ఇండిగో ఎయిర్‌లైన్స్ పనితీరును డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) బుధవారం ప్రశ్నించింది. నవంబర్‌లో 1,232 విమానాలు రద్దవడంతోపాటు విమానాల రాకపోకల సమయాల్లో జాప్యం జరిగింది. ఈ పరిస్థితిపై దర్యాప్తు చేస్తున్నట్లు డీజీసీఏ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రయాణికులకు జరుగుతున్న అసౌకర్యాన్ని కనిష్ఠ స్థాయికి తగ్గించేందుకు చేపట్టవలసిన చర్యల గురించి ఇండిగోతో కలిసి మదింపు చేస్తున్నట్లు తెలిపింది.

### పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు
## కట్టబెట్టే కుట్ర



**మొదటి పేజీ తరువాయి**

కార్పొరేట్ శక్తులకు మేలు చేరే విధంగా జీవో 27 తీసుకువచ్చి భూములను క్రమబద్ధీకరిస్తామని చెప్పడం దారుణం అన్నారు. కాటేదాన్ పారిశ్రామిక వాడలో మార్కెట్ వేలు ఎకరా 20 కోట్లు ఉండగా, రిజిస్ట్రేషన్ వ్యాలు నాలుగు కోట్లు ఉందని, ప్రభుత్వం చచ్చిన జీవో ప్రకారం 30 శాతం అంటే కోటి రూపాయలకే భూమిని ధారధతం చేయడానికి చూస్తుందన్నారు. ఈ జీవోతో భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా స్కాం తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కోట్ల భారీ స్కాం జరుగుతుందన్నారు. కాటేదాన్ పారిశ్రామికవాడలో కంపెనీలు తీసివేస్తే వేలాది మంది కార్మికుల రోడ్డున పడడం ఖాయమన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ భూములు ఉన్నాయి ఎక్కడ వేలంపాట వేయాలని సంకల్పంతోనే ముందుకు వెళ్తున్నారన్నారు. 22 పారిశ్రామిక వారిలో ఉన్న తొమ్మిది వేల ఎకరాల భూమిని వేలంపాట వేసేందుకు ముఖ్యమంత్రి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. మీరు ఇష్టానుసారంగా భూముల వేలం వేస్తానంటే బిఆర్ఎస్ పార్టీ ఊరుకోదు అన్నారు. బిజెపి పార్టీకి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో ఇంత పెద్ద భారీ స్కాం జరుగుతున్న ఎందుకు నోరు మెదపరున్నారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 27న అడ్డుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైజింగ్ సమ్మిట్ పై ఆశలు

**మొదటి పేజీ తరువాయి**

ఆహ్వానించి, పెట్టుబడులు పెట్టేందుకు పురికొల్పడమే ఈ సమ్మిట్ ముఖ్య ఉద్దేశం. ముఖ్యంగా, తయారీ, ఐటీ/టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, మరియు ఎలక్ట్రిక్ వాహనాలు వంటి రంగాలపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది. ఈ రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడం ధ్యేయంగా పెట్టుబడుల ఆకర్షణ చేపట్టనున్నారు. దీని ప్రభావం విషయానికి వస్తే, దిగ్గజ కంపెనీలు, పారిశ్రామికవేత్తల పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వేగంగా వృద్ధి చేయడం ఒక అంశంగా చెప్పవచ్చు. ఇంకో అంశం ఏమిటంటే, తెలంగాణ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, అందులోనూ అత్యున్నత వేతన ఉద్యోగావకాశాలు కల్పించడం. దీనివల్ల రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గిపోవడమే కాకుండా, ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

**తెలంగాణకు గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్ నమ్మకమైన గమ్యస్థానంగా తెలంగాణ రాష్ట్రం.**
ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ద్వారా తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో పెంచడం తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయమైన, నమ్మకమైన పెట్టుబడి గమ్యస్థానంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. భారతదేశంలోనే 'వ్యాపారం చేయడానికి




సులభంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచే పలు సంస్కరణలను ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. తద్వారా తెలంగాణ రాష్ట్రానికి మెరుగైన బ్రాండింగ్, స్థిరమైన ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రవహించడానికి మార్గం సుగమం అవుతుంది.

**తెలంగాణ విజన్ 2047 ఆవిష్కరణ ఆర్థిక స్వావలంబన.**
భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకునే 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా $3$ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా మార్చేందుకు సమగ్ర ఆర్థిక, సామాజిక, మౌలిక సదుపాయాల రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ఆవిష్కరించనుంది. ఈ సమ్మిట్‌కు వచ్చే ప్రపంచ నేతలు, ఆర్థికవేత్తలు, అంతర్జాతీయ మీడియా ముందు తెలంగాణ విజన్ 2047ను ఆవిష్కరించడం ద్వారా కలిగే ప్రభావం విషయానికి వస్తే, అంతర్జాతీయ పెట్టుబడిదారుల్లో విశ్వాసం కలుగుతుంది. ఇది కేవలం ఒక రాష్ట్ర ఆకాంక్షగా కాకుండా, అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు పకడ్బందీ ప్రణాళిక రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉందన్న సంకేతం వెళుతుంది. దీనివల్ల పెట్టుబడిదారులు నమ్మకంతో రాష్ట్రంలో పెట్టుబడులు కుమ్మరిస్తారన్నది ప్రభుత్వ యోచన.**సమ్మిళిత, సమతుల్య వృద్ధి అన్ని ప్రాంతాల అభివృద్ధి ప్రణాళిక.**
ఈ గ్లోబల్ సమ్మిట్‌లో కేవలం హైదరాబాద్‌ను మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాలైన వరంగల్, కరీంనగర్, ఖమ్మం వంటి ప్రాంతాల్లో కూడా ఐటీ, పరిశ్రమలు నెలకొల్పేలా చేయడం. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాల వృద్ధిపై అభివృద్ధి ప్రణాళికలను ప్రభుత్వం ప్రదర్శించనుంది. దీని ద్వారా ఆర్థిక ఫలాలు కేవలం హైదరాబాద్ వంటి నగరానికి మాత్రమే కాకుండా, అన్ని ప్రాంతాలకు సమంగా అందించాలన్న ఉద్దేశాన్ని ప్రకటించడం. దీనివల్ల ప్రజల్లో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజల్లో నమ్మకాన్ని నెలకొల్పడం ద్వారా నగరాలకు, పట్టణాలకు వలసలను నివారించే ప్రయత్నంగా చెప్పవచ్చు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 అనేది రాష్ట్ర భవిష్యత్తుకు టార్చ్ బేరర్ వంటిదని ప్రభుత్వం భావిస్తోంది. ఇది పెట్టుబడులను, ఉద్యోగాలను ఆకర్షించడమే కాక, రాష్ట్రాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఒక ప్రధాన శక్తిగా నిలబెట్టడానికి వేస్తున్న పటిష్టమైన తొలి అడుగుగా అభివర్ణిస్తోంది.

### యాసిడ్ దాడి కేసులపై
## సుప్రీంకోర్టు షాక్

**మొదటి పేజీ తరువాయి**

ఓ కేసు ఇంత కాలం పెండింగ్‌లో ఉంటే, మరి ఎవరు దీన్ని పరిష్కరిస్తారని, ఇది నిజంగా దేశానికే సిగ్గుచేటు అని సుప్రీం ధర్మాసనం తెలిపింది. ప్రభుత్వ పథకాలను పొందేందుకు యాసిడ్ బాధితులను దివ్యాంగులుగా గుర్తించాలని మాలిక్ చేసిన అభ్యర్థనను కేంద్రం పరిశీలించాలని సుప్రీం ధర్మాసనం చెప్పింది. అయితే ఈ అంశాన్ని సీరియస్‌గా పరిశీలించనున్నట్లు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు. దివ్యాంగుల క్యాటగిరీలో యాసిడ్ దాడి బాధితుల్ని చేర్చేందుకు చట్టాన్ని సవరించాలని కేంద్రాన్ని సీజేఐ కోరారు.

## జిల్లా ల్యాండ్ రికార్డ్స్ ఏడీ ఇంటిపై ఏసీబీ దాడి

**మొదటి పేజీ తరువాయి..**

జరిగాయి. హైదరాబాద్ , రంగారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలో సోదాలు కొనసాగుతున్నాయి. రంగారెడ్డి జిల్లాలో ఆరు చోట్ల ఏసీబీ అధికారులు తనిఖీలు జరుపుతున్నారు. ల్యాండ్ రికార్డ్స్ ఈడిగా పెద్ద ఎత్తున అక్రమాస్తులు సంపాదించినట్లు గుర్తించారు. మహబూబ్ నగర్ లో ఒక రైస్ మిల్లును కూడా గుర్తించారు. పలుచోట్ల షెల్ కంపెనీల పేరుతో వ్యాపారాలు చేస్తున్నట్లు గుర్తించారు. రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం తో పాటు రాయ్ దుర్గంలో మై హోం భుజ లో సోదాలు చేస్తున్నారు.

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..





# భద్రత పరిరక్షణలో హోమ్ గార్డుల పాత్ర కీలకం

*జిల్లా ఎస్పీ అశోక్ కుమార్*

**దశ, జగిత్యాల:** ప్రజాభద్రత పరిరక్షణలో హోమ్ గార్డుల పాత్ర కీలకం అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. హోమ్ గార్డ్ రైజింగ్ డే వేడుకలను పురస్కరించుకుని గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, నేర నియంత్రణ, కమ్యూనిటీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి కీలక విభాగాల్లో హోమ్ గార్డులు చూపుతున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వారు చూపే అంకితభావం పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచుతుందని తెలిపారు. జిల్లాలోని హోమ్ గార్డులు ప్రతి డ్యూటీని అత్యంత క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ సేవాస్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తున్నారని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి ఐపీఎస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, సైదులు,వేణు , రిజర్వ్ ఎస్సైలు, హోమ్ గార్డ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద అంబర్పేట్లో ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా దీక్షలు



**దశ, పెద్ద అంబర్పేట్:** సర్వేనంబర్ 292లో ప్రభుత్వం నిర్మిస్తున్న ఎస్టిపి ప్లాంట్ పనులు నిలిపివేసి ఇతర ప్రాంతంలోకి తరలించాలని నేతలు, కాలనీవానులు గురువారం దీక్షలు నిర్వహించారు. ప్లాంట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్లాంట్ నిర్మాణం చేసే ప్రాంతంలో టెంట్ ఏర్పాటు చేసి నిరహార దీక్షలకు దిగారు. ఈ సందర్భంగా నాయకులు, కాలనీవానులు మాట్లాడుతూ కాలనీల సమీపంలో జనావాసాల నడుమ ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణం చేయడం ద్వార తమకు ఇబ్బందులు ఉంటాయని ఆవేధన వ్యక్తం చేశారు. కాలనీల సమీపంలో కాకుండా దూర ప్రాంతంలో నిర్మిణం చేస్తే తమకు ఏలాంటి అభ్యంతరం లేదని ప్రభుత్వం తమ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్లాంట్ను మారో చోటకు తరలించాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు దీక్షలను సాగిస్తామన్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పండుగుల జయశ్రీరాజు, మాజీ వైస్ చైర్మన్ సిద్దెంకి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు, బాటసింగారం బ్యాంక్ ఛైర్మెన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దండెం రాజశేఖర్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు దండెం రాంరెడ్డి, బాటసింగారం బ్యాంక్ డైరెక్టర్ గంట శ్రీనివాస్ రెడ్డి , నాయకులు మరియల రాజు, దాసరి నర్సింగ్రావు, అయ్యప్పరెడ్డి, పైళ్ల శ్రీనివాస్ రెడ్డి , మద్ది శశిధర్, అంబికా నగర్, పోలీస్ కాలనీ, చల్లూరి దయకర్ రెడ్డి కాలనీ, స్వగృహా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బండరావిరాలను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

❖ *బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కందికంటి విజయ్‌కుమార్.*



**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:** బండరావిరాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని బీఆర్ ఎస్ బండరావిరాల సర్పంచ్ అభ్యర్థి కందికంటి విజయ్‌కుమార్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా బండరావిరాల సర్పంచ్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బండరావిరాల గ్రామాన్నిఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి తదితర ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆదరణ పొందనని తెలిపారు. సర్పంచ్‌గా నన్ను గెలిపిస్తే మొదటగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతానని అన్నారు. నాకు అవకాశం కల్పించిన బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్షులు కిషన్ గౌడ్, నాయకులు మెలుగు దానేష్ , దయాకర్‌రెడ్డి, బొడిగె దయానంద్‌గౌడ్, గుండ్ల జంగయ్య యాదవ్ తదితరులున్నారు.

## ప్రజల పక్షాన పోరాడితే అక్రమ కేసులు పెడ్తరా ?

❖ *మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్*



**దశ, కాటారం:** ప్రజల పక్షాన పోరాటం చేసే వాళ్లపై అక్రమ కేసులు పెట్టించే నీతిమాలిన పనులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌కు అలవాటేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఇటీవల అక్రమ కేసులో జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చిన భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చల్లా శేఖర్‌రెడ్డిని ఆయన పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలో ప్రజల డబ్బులు వసూళ్ల అన్యాక్రాంతం అయ్యాయని పోరాటం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో అక్రమ కేసు పెట్టారని అన్నారు. కేసులు నిజమైనవి అయితే కనీసం 15రోజులు జైల్లో ఉండాలి కానీ మూడు రోజుల్లోనే బెయిల్ రావడంతో అక్రమ కేసులు అని అర్థం అవుతుందన్నారు రాజ్యాంగాన్ని అనుసరించి పోలీసు ఉద్యోగాలు పొందిన వారికి లాఠీ, తుపాకి ప్రజలను రక్షించడానికే ఇచ్చారని, కానీ నీచమైన పనులు చేస్తున్న పోలీసులకు ప్రాయశ్చిత్యం తప్పదన్నారు. అధికారంలో ఉంటే ఒక రకంగా అధికారంలో లేకపోతే ఒకరకంగా ఊసరవెల్లిలా ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ వ్యవహరిస్తారని అన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపిస్తే అవినీతికి లైసెన్స్ ఇచ్చినట్లే

❖ *స్థానిక సంస్థల్లో మెజార్టీ స్థానాలు బిఆర్ఎస్ వే*
❖ *ఓటమి భయంతోనే నామినేషన్లు వేయకుండా బిఆర్ఎస్ అభ్యర్థులను బెదిరిస్తూరు*
❖ *గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే*
❖ *మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్*



**దశ సూర్యాపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న ఏ ఒక్క హామీ అమలు చేయకుండా పారిశ్రామిక వాడలకు ఇచ్చిన భూములను అమ్ముతూ ఐదు లక్షల కోట్ల భారీ కుంభకోణానికి పాల్పడుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం జిల్లా బి ఆర్ ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

జిల్లాలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించనున్నారని మెజార్టీ పంచాయతీలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 345 కోట్లు గ్రామాలకు కేటాయించి గ్రామ స్వరాజ్యం తెచ్చారని గ్రామాల్లో ట్రాక్టర్లు, వైకుంఠధామాలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్లు ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలకు గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారని గ్రామాల్లో సెక్రటరీలు సైతం తప్పించుకొని తిరిగే పరిస్థితి నెలకొంది అన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థులకు ఎంతో అనుభవం ఉందని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తారని కాంగ్రెస్ ప్రభుత్వం వారిని బెదిరింపులకు గురి చేస్తూ నామినేషన్ వేయకుండా అడ్డుకుంటూ డబ్బు, మద్యంతో గెలవచ్చనే భ్రమలో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీల తో పాటు విద్య, వైద్యం, రోడ్లు దెబ్బతిన్నాయని ప్రజలను పట్టించుకోవడం లేదని రైతులకు బోనస్, గిట్టుబాటు ధర ఇవ్వక పోగా కనీసం వడ్లు పండిస్తే కొనే దిక్కు లేదన్నారు. పెన్షన్లు పెంచుతామని పెంచలేదని, విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తామని ఇవ్వలేదని, మహిళలకు నెలకు 2500 ఇవ్వలేదని, యువతకు ఉద్యోగాలు లేవని ఇలా ప్రతి రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని మోసం చేసిందన్నారు. హైదరాబాదులో పారిశ్రామిక వాడలకు ఇచ్చిన భూములను అమ్ముకునే ఆలోచన చేస్తున్నారని ఇది 5 లక్షల కోట్ల భారీ కుంభకోణం అని దోచుకో దాచుకో పంచుకో అన్న రీతిలో కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్ ను కొద్దో గొప్పో స్థానాల్లో గెలిపిస్తే ప్రజలు అవినీతికి లైసెన్స్ ఇచ్చినట్లేనని ప్రజలు ఆలోచించి బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, జానకిరామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు

❖ *పట్టణ సీఐ శివశంకర్*

**దశ కోదాడ:** సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం తన కార్యాలయంలలో మాట్లాడుతూ. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఏ గ్రూపులోనైనా ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు.అనుచిత పోస్ట్‌లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పేర్కొన్నారు. అందువలన సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉప యోగించుకోవాలని, నిబంధనలను అతిక్ర మించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**దశ, ఆదిభట్ల (ఇబ్రహీంపట్నం):** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుబ్బూరు శ్రీకాంత్ (37), వృత్తి: కార్ మెకానిక్. తన స్కూటీపై గురువారం మధ్యాహ్నం కారు యొక్క స్పేర్ పార్ట్స్ తీసుకురావడానికి అని ఇబ్రహీంపట్నం నుండి బహదూర్ గూడ కు బయలుదేరాడు. కాగా మార్గమధ్యలో బొంగులూరు నుంచి ఆదిభట్ల వైపుకు వెళుతుండగా ఆదిభట్ల గ్రామ పరిధిలోని బీరప్ప గుడి సమీపంలో స్కూటీపై నుంచి కిందపడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఎల్బినగర్ లోని కామినేని హాస్పిటల్ కు తరలించారు. కానీ అప్పటికే అక్కడ ఉన్న డ్యూటీ డాక్టర్ పరీక్షించి అప్పటికే శ్రీకాంత్ చనిపోయినట్లుగా నిర్ధారించినాడు అని మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. మృతుడి బంధువులు, ఏదో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లినట్లుగా అనుమానం వ్యక్తం చేశారు. మృతుని బంధువులు ఇచ్చిన పిర్యాదు మేరకు ఆదిభట్ల పోలీసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## యాదగిరిగుట్ట ప్రచార రథం సిద్ధం

**దశ, యాదగిరిగుట్ట:** ధర్మ ప్రచార నిమిత్తం భక్తులలో ఆధ్యాత్మిక భావము పెంపొందించేందుకు, ఆలయ విశిష్టత, ప్రచార నిమిత్తము ఏర్పాటు చేయబడిన దేవస్థాన ప్రచార రథము మళ్లీ సిద్ధమైంది. గత కొంతకాలము రిపేరు లో ఉండి వాడుకలో లేనందున టెంపుల్ ఈవో క వెంకట్రావు మరల ప్రచారరథమునకు అన్ని రిపేర్లు చేయించి పూర్తి స్థాయిలో ఆదునీకరించి రాష్ట్ర వ్యాప్తముగా మారుమూల ప్రాంతములలో భక్తుల సౌకర్యార్థము శ్రీ స్వామి వారి కళ్యాణం నిర్వహించి ప్రచారం గావించుటకు ప్రచార రథం సిద్ధం చేశారు.

అందులో భాగంగా మొదటగా ఈ డిసెంబర్ మాసం మూడవ, నాలుగవ వారంలో భూపాలపల్లి, నాగర్ కర్నూలు జిల్లాలలో ప్రచార రథము ద్వారా భక్తులకు శ్రీ స్వామి వారి ఆశీస్సులు అందజేయుచు శ్రీ స్వామి వారి కళ్యాణము అత్యంత వైభవముగా నిర్వహించవలసినదిగా సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. భపాలపల్లి లో కళ్యాణమహోత్సవ నిర్వహణకు ఏఈఓ నవీన్, నాగర్ కర్నూల్ కల్యాణ మహోత్సవ నిర్వహణకు ఏ ఈ ఓ జి రఘు తదితరులను నోడల్ అధికారులుగా నియమించారు. ఆయా ప్రాంత అధికారులు, ప్రముఖులతో సమన్వయము ఏర్పాటు చేసుకొని వైభవముగా కళ్యాణము నిర్వహించుటకు



టెంపుల్ ఈవో ఆదేశాలు ఇచ్చారు. ఇక నుంచి దశల వారీగా వివిధ ప్రాంతములకు దేవస్థాన ప్రచార రథమును పంపుచు ఆలయ విశిష్టతను, ఆధ్యాత్మిక కార్యక్రమములను విస్తృతముగా ప్రచారము చేస్తామన్నారు.

# రోజురోజుకు క్షీణిస్తున్న రూపాయి మారకం విలువ

**మొదటి పేజీ తరువాయి**

రూపాయి మారకం రూ.90.7091 మార్కును తాకుతుందని పేర్కొన్నారు.కాగా, బుధవారం ఉదయం 89.96 వద్ద ప్రారంభమైన డాలర్‌రుపీ ఎక్స్చేంజ్ రేటు ఇంట్రాడేలో 90.30 స్థాయికి పతనమైంది. చివరకు నిన్నటి ముగింపుతో పోలిస్తే 19 పైసలు తగ్గి 90.15కి జారుకున్నది. మంగళవారం రూపాయి విలువ 43 పైసలు కోల్పోయి 89.96కి పడిపోయిన విషయం తెలిసిందే. దిగుమతిదారుల నుంచి అమెరికా కరెన్సీకి డిమాండ్ నెలకొనడం రూపాయి పతనానికి ఆజ్యంపోసిందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. ప్రస్తుత సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 5 శాతం పతనం చెందింది.

### రూపాయి పతనానికి ఆర్బీఐ బ్రేక్ వేసేనా?

అంతర్జాతీయంగా అన్ని కరెన్సీలు తీవ్ర హెచ్చుతగ్గుదలకు గురవుతున్నాయని, ఇదే క్రమంలో రూపాయి పతనం చెందింది తప్పా.. బలహీనమైన కరెన్సీ మాత్రం కాదని ఎస్బీఐ ఎకానమిక్ రీసర్చ్ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. మరోవైపు, ఈవారంలోనే వడ్డీరేట్ల తగ్గింపుపై రిజర్వు బ్యాంక్ నిర్ణయం తీసుకోనుండటం కూడా రూపాయి పతనానికి బ్రేక్ వేయవచ్చని వారు అభిప్రాయపడ్డారు.



స్వల్పకాలంలో డాలర్‌రుపీ ఎక్స్చేంజ్ రేటు 89.90 నుంచి 91.20 మధ్యలో నమోదుకానున్నదని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.3,206 కోట్ల షేర్లను విక్రయించడం కూడా రూపాయి పతనానికి ఆజ్యంపోసింది.

దేశీయ ఎగుమతులు నీరసించడం, వాణిజ్య ఒప్పందంపై ప్రతిష్ఠంభన నెలకొనడం విదేశీ పెట్టుబడిదారుల్లో ఆందోళనన నెలకొన్నది. రూపాయి మారకం విలువ రోజురోజుకు క్షీణిస్తున్నది. అంతర్జాతీయ మార్కెట్లో యూఎస్ డాలర్‌కు డిమాండ్ నెలకొనడంతో రూపాయి లైఫ్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. ఇప్పటికే 90.15 స్థాయికి పడిపోయిన విలువ గురువారం మరో 28 పైసలు కోల్పోయి ఆల్‌టైం హైకి 90.43కి పడిపోయింది. రూపాయి విలువ పతనం మరికొన్ని రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం రూ.90.7091 మార్కును తాకుతుందని పేర్కొన్నారు.కాగా, బుధవారం ఉదయం 89.96 వద్ద ప్రారంభమైన డాలర్‌రుపీ ఎక్స్చేంజ్ రేటు ఇంట్రాడేలో 90.30 స్థాయికి పతనమైంది. చివరకు నిన్నటి ముగింపుతో పోలిస్తే 19 పైసలు తగ్గి 90.15కి జారుకున్నది.

మంగళవారం రూపాయి విలువ 43 పైసలు కోల్పోయి 89.96కి పడిపోయిన విషయం తెలిసిందే. దిగుమతిదారుల నుంచి అమెరికా కరెన్సీకి డిమాండ్ నెలకొనడం రూపాయి పతనానికి ఆజ్యంపోసిందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. ప్రస్తుత సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 5 శాతం పతనం చెందింది.

రూపాయి పతనానికి ఆర్బీఐ బ్రేక్ వేసేనా?

అంతర్జాతీయంగా అన్ని కరెన్సీలు తీవ్ర హెచ్చుతగ్గుదలకు గురవుతున్నాయని, ఇదే క్రమంలో రూపాయి పతనం చెందింది తప్పా.. బలహీనమైన కరెన్సీ మాత్రం కాదని ఎస్బీఐ ఎకానమిక్ రీసర్చ్ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. మరోవైపు, ఈవారంలోనే వడ్డీరేట్ల తగ్గింపుపై రిజర్వు బ్యాంక్ నిర్ణయం తీసుకోనుండటం కూడా రూపాయి పతనానికి బ్రేక్ వేయవచ్చని వారు అభిప్రాయపడ్డారు. స్వల్పకాలంలో డాలర్‌రుపీ ఎక్స్చేంజ్ రేటు 89.90 నుంచి 91.20 మధ్యలో నమోదుకానున్నదని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.3,206 కోట్ల షేర్లను విక్రయించడం కూడా రూపాయి పతనానికి ఆజ్యంపోసింది. దేశీయ ఎగుమతులు నీరసించడం, వాణిజ్య ఒప్పందంపై ప్రతిష్ఠంభన నెలకొనడం విదేశీ పెట్టుబడిదారుల్లో ఆందోళనన నెలకొన్నది.



# ఘనంగా దత్త జయంతి వేడుకలు

❖ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

**దశ, హుజూర్‌నగర్:** హుజూర్ నగర్ పట్టణంలోని సాయిబాబా మందిరంలో దత్త జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శంకరాచార్యులు సాయి బాబాకి, పంచామృతాలతో భక్తులచే అభిషేకాన్నిజరిపించారు. బాబాని విశేషంగా అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా అన్నమయ్య భజన మండలి బృందం ఆలపించిన భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మధ్యాహ్న హారతి అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం పూల పూజను మహిళా భక్తులు ఘనంగా నిర్వహించారు. రాత్రి పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షుడు త్రిపుర మళ్ళ అంజయ్య, కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు, కోశాధికారి తోడుపునూరు శేఖర్, జాయింట్ సెక్రెటరీ ఆకుల రాము, కుక్కడపు రామ్మోహన్ రావు, గజ్జి ప్రభాకర్, గుండా రమేష్, ఏలూరి రాంబాబు, కొత్త శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

❖ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**దశ, రాజేంద్రనగర్:** దివ్యాంగుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో వికలాంగుల కొరకు ఉచిత కంటి పరీక్ష ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని, ఐదు వికలాంగుల సంఘాలకు 28 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగుల నుండి నేరుగా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య ఉన్న తాను అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సహాయక పరికరాల పంపిణీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం సాధికారత కొరకు అత్యధిక ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. వారిని సామాజిక జీవనంలో భాగం చేసేందుకు ప్రత్యేక చర్యలు ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, డిపిఓ స్వాతి, స్థానిక నాయకులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘంటసాల నేటి యువ కళాకారులకు మార్గదర్శకుడు

❖ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్

❖ ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** భగవద్గీత లాంటి కళాఖండికలను అద్భుతంగా గానం చేసి ప్రపంచవ్యాప్తంగా తెలుగు పాటలను తెలుగు భాషను అలరింపజేసిన అజరామర గానగంధర్వుడు స్వర్గీయ పద్మశ్రీ ఘంటసాల నేటి యువ కళాకారులు అందరికీ మార్గదర్శకుడని స్ఫూర్తిదాయకుడని అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీ గీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గల సంఘ కార్యాలయంలో గురువారం అభ్యుదయ కళాశాల సమితి ఆధ్వర్యంలో స్వర్గీయ పద్మశ్రీ ఘంటసాల మూడవ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ అభ్యుదయ కళాసేవ సమితి ఆధ్వర్యంలో ఎన్నో ఘంటసాల సంగీత విభావరులు గతంలో నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఘంటసాల సతీమణి సావిత్రమ్మని ముఖ్యఅతిథిగా ఆహ్వానించి 1990 ఆ ప్రాంతంలో కొత్తగూడెం క్లబ్ లో గొప్ప ఘంటసాల సంగీత విభావరిని ఘనంగా నిర్వహించామని అదొక చారిత్రాత్మక ఘట్టమని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. అనంతరం ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఘంటసాల మీద ఉన్న అభిమానంతో పాటలను ఆలపించారు. ఘనంగా జరిగిన ఈ వేడుకలలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు సంఘ ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లి శంకర్, సంఘ గౌరవ అధ్యక్షులు ప్రముఖ సంగీత దర్శకులు మారపాక కృష్ణస్వామి, సంఘ ఆత్మీయ అధ్యక్షులు గాంధీ పదం చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు చింతలచెరువు గిరీశం, సత్యం ఫౌండేషన్ అధ్యక్షులు సామాజిక సేవ తత్పరులు పొన్నెకంటి సంజీవరాజు, సంఘ మహిళ నాయకురాలు సింగరేణి సేవా సమితి నాయకురాలు మధుర గాయనీయమని కే.మునీల, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం సంఘం నాయకులు పి.సురేందర్, ఆస్థాన ప్రచార కార్యదర్శి ఛానల్ అధినేత రామ నర్సింహ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ధ్యేయంగా ముందుకు

❖ గుంతపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వరలక్ష్మి వెంకటేష్.

**దశ, అబ్దుల్లాపూర్మెట్:** మండల పరిధిలోని గుంతపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కరిమెల వరలక్ష్మి వెంకటేశ్ అన్నారు. గురువారం రిటర్నింగ్ అధికారికి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో, గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్తానని స్పష్టం చేశారు. తన గెలుపుకు ప్రజలంతా సహకరించి అధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి చొరవతో ఆదిబట్ల, తుర్కయంజాల్ మున్సిపాలిటీలను ఎల్బీనగర్ జోన్ లో ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ఆదేశాలు



**దశ, ఇబ్రహీంపట్నం:** రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలంలోని ఆదిభట్ల, అబ్దుల్లాపూర్ మెట్ మండలం లోని తుర్క యంజాల్ మున్సిపా లిటీ లను చార్మినార్ జోన్ లో ఏర్పాటు చేయవద్దని శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు లకు లేఖ ద్వారా ఇబ్రహీంపట్నం ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి విజ్ఞప్తి చేయడంతో ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదిబట్ల, తుర్కయంజాల్ మున్సిపల్ లను ఎల్బీనగర్ జోన్ లో కలపాలని నిర్ణయించింది.

# రెండవ రోజు 28 సర్పంచ్, 185 వార్డులకు నామినేషన్లు




❖ నేటితో ముగినున్న నామినేషన్ల స్వీకరణ

**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:** అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల రెండవ రోజు అటహాసంగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. అబ్దుల్లాపూర్ క్లస్టర్ పరిధిలో 04 సర్పంచ్ అభ్యర్థులు, 62 మంది వార్డు మెంబర్ల అభ్యర్థులు, బాటసింగారం క్లస్టర్ పరిధిలో 06 సర్పంచ్ అభ్యర్థులు, 36 మంది వార్డు మెంబర్ల అభ్యర్థులు, బండరావిరాల క్లస్టర్ పరిధిలో 04 సర్పంచ్ అభ్యర్థులు, 24 వార్డు మెంబర్ల అభ్యర్థులు, అనాజ్‌పూర్ క్లస్టర్ పరిధిలో 10 సర్పంచ్ అభ్యర్థులు , 33 మంది వార్డు మెంబర్ల అభ్యర్థులు, లష్కర్‌గూడ క్లస్టర్ పరిధిలో 04 సర్పంచ్ అభ్యర్థులు, 30 మంది వార్డు మెంబర్ల నామినేషన్లు దాఖలు అయ్యాయి. రెండవ రోజు 14 గ్రామాలకు గాను 28 మంది సర్పంచ్ అభ్యర్థులు, 134 వార్డులకు గాను 185 మంది వార్డు మెంబర్లకు నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. కాగా నేడు నామినేషన్లు చివరి రోజు కావడంతో సర్పంచ్ లకు, వార్డులకు భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశాలున్నాయి. చివరి రోజు శుక్రవారం కావడంతో ఇది వరకే అభ్యర్థులు ఒక్కొ సెట్ నామినేషన్లు దాఖలు చేశారు. సర్పంచ్ అభ్యర్థులు మరో సెట్ దాఖలు చేసి అవకాశం ఉంది. కాగా చివరి రోజున భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అందుకు తగిన ఏర్పాటు చేశారు.

# విశాఖ చేరుకున్న భారత్, దక్షిణాఫ్రికా క్రికెట్ జట్లు



మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా సిరీస్ విజేతను నిర్ణయించే చివరి మ్యాచ్ కోసం భారత్, దక్షిణాఫ్రికా జట్లు వైజాగ్ చేరుకున్నాయి. రాయ్‌పూర్ వన్డేలో కంగుతిన్న భారత జట్టు మూడో వన్డే కోసం గురువారం విశాఖ నగరంలో అడుగుపెట్టింది. కెప్టెన్ కేఎల్ రాహుల్ నేతృత్వంలోని టీమిండియా ఆటగాళ్లకు విమానాశ్రయంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే మ్యాచ్ కావడంతో భారత క్రికెటర్లు శుక్రవారం నెట్స్ సెషన్‌లో తీవ్రంగా చెమటోడ్చనున్నారు. శనివారం స్థానిక ఏసీఏవీడీసీఏ స్టేడియంలో ఉత్కంఠ పోరు అభిమానులను అలరించనుంది.

ప్రస్తుత సిరీస్‌లో చెరొక మ్యాచ్ గెలుపొందడంతో సిరీస్ పట్టేసేది ఎవరు? అనే ఉత్కంఠ నెలకొంది. తొలి రెండు వన్డేల్లోనూ భారీ స్కోర్లు నమోదవ్వడంతో వైజాగ్ పిచ్ ఎలా ఉండనుంది? అనేది ఆసక్తి రేపుతోంది. గత రికార్డులు చూస్తే.. ఈ స్టేడియంలో బ్యాటర్లదే ఆధిపత్యం. ఏసీఏవీడీసీఏ స్టేడియంలో అత్యధిక స్కోర్ కొట్టింది భారత జట్టే. 2007 ఫిబ్రవరి 17న శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల నష్టానికి 354 పరుగులు చేసింది టీమిండియా. ఆ మ్యాచ్‌లో రోహిత్ శర్మ 148 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ మైదానంలో రెండో అత్యధిక స్కోర్ 351/4 కాగా, మూడో అత్యధికం 350/6. గత రెండు మ్యాచుల్లో మాదిరిగానే మూడో వన్డేలోనూ 350 ప్లస్ స్కోర్ ఖాయమని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

# అమ్మకానికి ఆర్‌సీబీ... కొనుగోలు రేసులో అమెరికా సంపన్నుడు!


ఐపీఎల్‌లో అత్యంత ఆదరణ కలిగిన ఫ్రాంచైజీల్లో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) యాజమాన్యం మారబోతోంది. ప్రస్తుత యజమాని డయాజియో సంస్థ ఈ ఫ్రాంచైజీని విక్రయించాలని నిర్ణయించగా, అమెరికాకు చెందిన టెక్ బిలియనీర్ సంజయ్ గోవిల్ దీన్ని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ విక్రయ ప్రక్రియను 2026 మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రముఖ మద్యం తయారీ సంస్థ డయాజియో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేసింది. సంజయ్ గోవిల్ ఇప్పటికే క్రీడా రంగంలో, ముఖ్యంగా క్రికెట్‌లో అనుభవం ఉన్న వ్యక్తి. ఇంగ్లండ్‌లో జరిగే 'ది హండ్రెడ్' లీగ్‌లోని వెల్ష్ ఫైర్ ఫ్రాంచైజీకి, అమెరికా మేజర్ లీగ్ క్రికెట్ (MLC)లోని వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టుకు ఆయన సహ యజమానిగా ఉన్నారు. క్రికెట్ ఫ్రాంచైజీలలో పెట్టుబడులు పెట్టి, వాటిని విజయవంతంగా నడపడంలో ఆయనకు మంచి పేరుంది. ఇప్పుడు ఆయన బృందం ఆర్‌సీబీని సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.

# వరల్డ్‌కప్ 2027లో కోహ్లీ, రోహిత్ ఆడాలి: సౌథీ

టీమిండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టీ20, టెస్ట్ క్రికెట్‌లకు తమ రిటైర్‌మెంట్లను ప్రకటించి ప్రస్తుతం కేవలం వన్డేలపైనే దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ టిమ్ సౌథీ కీలక వ్యాఖ్యలు చేశాడు. వీరిద్దరూ తమ అద్భుతమైన ఫామ్‌ను, ఫిట్‌నెస్‌ను పరిగణనలోకి తీసుకుని, వన్డే వరల్డ్‌కప్ 2027లో కూడా తప్పకుండా ఆడాలని అభిప్రాయం వ్యక్తంచేశాడు. ప్రస్తుతం కోహ్లీ, రోహిత్ అద్భుతమైన ఫామ్‌లో కొనసాగుతున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో వరుసగా రెండుసార్లు డకౌటైన విరాట్, మూడో వన్డేలో హాఫ్‌సెంచరీతో రిథమ్‌లోకి వచ్చాడు. దాన్ని కొనసాగిస్తూ.. ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో జరుగుతున్న వన్డే సిరీస్‌ల్లో రాంచీ, రాయ్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచుల్లో వరుసగా సెంచరీలు బాదాడు. రోహిత్ శర్మ సైతం ఆస్ట్రేలియా టూర్‌లో సెంచరీ చేయడంతో పాటు, దక్షిణాఫ్రికాతో రాంచీ వేదికగా జరిగిన తొలి వన్డేలో హాఫ్ సెంచరీ సాధించాడు. వీరిద్దరూ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉండడంతో పాటు ఫిట్‌గా కూడా కనిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో వన్డే వరల్డ్ కప్ 2027లో వీరిని కచ్చితంగా ఆడించాలనే వాదనలు బలం పుంజుకుంటున్నాయి.

## సినిమా దశ

# అఖండ-2 ప్రీమియర్ షోలు రద్దు



నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న పాన్ ఇండియా చిత్రం 'అఖండ2: తాండవం'కు ఆరంభంలోనే చిన్న అవాంతరం ఎదురైంది. ఈ రోజు (డిసెంబర్ 4) భారత్‌లో జరగాల్సిన స్పెషల్ ప్రీమియర్ షోలను రద్దు చేస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. సాంకేతిక సమస్యల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు 14 రీల్స్ ప్లస్ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. "సాంకేతిక కారణాల వల్ల ఇండియాలో ఈ రోజు జరగాల్సిన ప్రీమియర్ షోలను రద్దు చేస్తున్నాము. మా వంతు మేం ఎంతగానో ప్రయత్నించాం, కానీ కొన్ని అంశాలు మా నియంత్రణలో ఉండవు. అసౌకర్యానికి క్షమించండి" అని పోస్టులో పేర్కొంది. అయితే, ఓవర్సీస్‌లో మాత్రం ప్రీమియర్ షోలు యథావిధిగా షెడ్యూల్ ప్రకారమే ప్రదర్శితమవుతాయని స్పష్టం చేసింది. బ్లాక్‌బస్టర్ హిట్ అయిన 'అఖండ' చిత్రానికి సీక్వెల్‌గా 'అఖండ2' వస్తుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ప్రీమియర్ షోల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానులు ఈ రద్దుతో కాస్త నిరాశకు గురయ్యారు. అయితే, ముందుగా ప్రకటించినట్లుగానే డిసెంబర్ 5 నుంచి ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. ఈ ప్రీమియర్ల రద్దు సాధారణ ప్రదర్శనలపై ఎలాంటి ప్రభావం చూపబోదని తెలుస్తోంది.

# అల్లు అర్జున్ రూ.2 కోట్లు డిపాజిట్ చేశారు

❖ పుష్ప-2 తొక్కిసలాట ఘటనపై దిల్ రాజు



పుష్ప2 విడుదల సమయంలో గతేడాది సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనలో హైదరాబాద్‌కు చెందిన భాస్కర్ భార్య రేవతి మృతి చెందగా, వారి కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఈ విషాద ఘటన జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా భాస్కర్ కుటుంబానికి అందుతున్న సహాయం, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు వివరించారు. దిల్ రాజు, భాస్కర్ మరియు ఆయన సోదరుడితో కలిసి మాట్లాడారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ప్రమాదంలో శ్రీతేజ్ గాయపడి ఆసుపత్రిలో చేరాడని, ప్రస్తుతం కోలుకుంటున్నాడని ఆయన తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి అల్లు అర్జున్ ముందుకు వచ్చి రూ.2 కోట్లు డిపాజిట్ చేశారని చెప్పారు. దానిపై వచ్చే వడ్డీలో నెలకు రూ.75 వేలు భాస్కర్ కుటుంబ ఖర్చులకు, శ్రీతేజ్ ఆసుపత్రి బిల్లులకు వినియోగిస్తున్నామని వెల్లడించారు. మిగిలిన మొత్తాన్ని అసలులో కలిపి, ఆపై వచ్చే వడ్డీని ఏటా పెంచి అందించేలా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.